డాక్టర్ పున్నం చందర్‌కు బెస్ట్ సైకాలజీ అవార్డు

కేంద్ర మాజీ మంత్రి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాణ వెంకటరత్నం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పున్నంచందర్

రాజన్న సిరిసిల్ల, మే 11 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ పున్నం చందర్ బెస్ట్ సైకాలజిస్ట్ అవార్డు అందుకున్నారు. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ సంస్థ హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పున్నం చందర్‌ను ఘనంగా సన్మానించింది. 2025 బెస్ట్ సైకాలజిస్టు అవార్డును కేంద్ర మాజీ మంత్రి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాణ వెంకటరత్నం చేతుల మీదుగా అందజేశారు. సిరిసిల్ల నేతన్నల ఆత్మహత్యలను నివారించేందుకు ఆయన అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవార్డు తనకెంతో బాధ్యతను పెంచిందని పున్నంచందర్ పేర్కొన్నారు. ఆయనను తెలంగాణ జాగృతి నాయకులు జూపల్లి నాగేందర్‌రావు, రాచర్ల వెంకన్న, బోడ రవీందర్, అందె రమేశ్ కృష్ణ, పయ్యావుల శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్, పోకల వేణు, సిరిసిల్ల తిరుమలేశ్, ఆర్ ఎంపీ వైద్యుల సంఘం నాయకులు ఈశ్వర్, ఆంజనేయులు, శ్రీనివాస్, అయ్యప్ప రాములు అభినందించారు.

ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు



మాట్లాడుతున్న మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

సిరిసిల్ల టౌన్, మే 11: మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్నూరుకాపు రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో భాగంగా జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ఎన్నికల నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గ కమిటీ సభ్యులుగా మాసం రత్నాకర్‌పటేల్, శీలం రాజుపటేల్, కొమిరిశెట్టి లక్ష్మణ్‌పటేల్, దుమాల రవిపటేల్, పడిగెల రాజుపటేల్, మెంగని మనోహర్‌పటేల్‌ను నియమించినట్లు ప్రకటించారు. రాష్ట్ర కమిటీ ఎన్నికలలో జిల్లా, మండల, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు బ్యాలెటు పేపర్ ద్వారా ఓటు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా 119నియోజకవర్గాల్లో ఎన్నికల కమిటీల ఏర్పాటు పూర్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్చేటి శంకర్‌పటేల్, దుమాల రవిపటేల్, శీలం రాజుపటేల్, మాసం రత్నాకర్‌పటేల్, కొమిరిశెట్టి లక్ష్మణ్‌పటేల్, మాసం రత్నాకర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

- నార్కోటిక్స్ ఎస్సీ భూక్యా రాంరెడ్డి నాయక్



విద్యార్థులను సన్మానిస్తున్న ఎస్సీ రాంరెడ్డి విజయ దంపతులు

వీర్నపల్లి, మే11: విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధనకు కృషి చేయాలని నార్కోటిక్స్ ఎస్సీ భూక్యా రాంరెడ్డి నాయక్ సూచించారు. మండలంలోని సీతరాంనాయక్ తండాలో స్వర్గీయ మాజీ సర్పంచ్ దూమనాయక్ ట్రస్టును చైర్మన్ భూక్యా విజయతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంత విద్యార్థులు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పది, ఇంటర్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రవినాయక్, శ్రీనివాస్, నేతలు గొర్రె రంజిత్, రాకేశ్ గౌడ్, గజ్జెల ప్రశాంత్, నవీన్, ట్రస్టు ప్రధాన కార్యదర్శి రాంసాయికిరణ్, తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

కోనరావుపేట, మే 11: కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శుక్రవారం ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా నీరటి సంజీవ్, ఉపాధ్యక్షుడిగా సుంకరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల బాబు, సలహాదారులుగా మంగళగిరి శ్రీనివాస్, కచ్చకాయల మహేశ్, ఎర్రవెల్లి నరేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నీరటి సంజీవ్ మాట్లాడుతూ, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూనియన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరానికి దాతల సహకారం

రుద్రంగిలో వాలీబాల్ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు రాగి జావ, కోడిగుడ్లు అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ, నాయకులు

రుద్రంగి, మే 11: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పీటీ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ మంచె రాజేశం-లావణ్య దంపతులు ఆదివారం రాగి జావ, కోడిగుడ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు కర్ణవత్తుల చందు, దయ్యాల శ్రీను, గుగ్గిల తిరుపతి, అరిపెల్లి రవి, అల్లాడి గిరి, ధర్మపురి శ్రీను, కాదాసు అరుణ్‌తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తూ.. పరామర్శిస్తూ..

- జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పర్యటన

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సోహెల్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలోని బీఆర్ఎస్ నేత మామిడాల రమణ కొడుకు శ్రీనాథ్ వివాహ వేడుకకు హాజరైన కేటీఆర్



సిరిసిల్ల రూరల్ : కేటీఆర్ సేన తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు భాస్కర్‌గౌడ్‌తో కేటీఆర్

సిరిసిల్ల రూరల్ : కేటీఆర్‌తో సెల్ఫీ దిగుతున్న యువకుడు

సిరిసిల్ల టౌన్/సిరిసిల్ల రూరల్/ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి మే 11: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆదివారం జిల్లాలో పర్యటించారు. తంగళ్లపల్లి మండలం రాళ్లపేట మాజీ సర్పంచ్ తీగల దుర్గయ్య కొడుకు వివాహం ఇటీవల జరుగగా, వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను కేటీఆర్ ఆశీర్వదించారు. కుటుంబసభ్యులతో కలిసి ఫొటోలు దిగి, వారిలో ఉత్సాహం నింపారు. అంతకు ముందు కేటీఆర్‌కు రాళ్లపేట మాజీ సర్పంచ్ దుర్గయ్య శాలువా కప్పి, స్వాగతం పలికారు. కేటీఆర్ రాకను తెలుసుకున్న పార్టీ నేతలు భారీగా చేరుకున్నారు. అంకిరెడ్డిపల్లెలోని కురుమ సంఘ సభ్యులు తమ గ్రామంలో ఈనెల 14,15న బీరప్ప కల్యాణోత్సవానికి రావాలని పత్రిక అందించి ఆహ్వానించారు. ముస్తాబాద్ మండలం బందనకల్ ముదిరాజ్ సంఘ సభ్యులు సైతం ఈనెల 21, 22న పెద్దమ్మ కల్యాణోత్సవానికి రావాలని, కేటీఆర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. సానుకూలంగా స్పందించిన కేటీఆర్, కల్యాణోత్సవాలకు హాజరవుతానని పేర్కొన్నారు. అనంతరం రాళ్లపేట గ్రామానికి చెందిన యువతి కావ్య వైద్య సహాయం చేయాలని కోరగా, మెరుగైన వైద్యం కోసం సహాయం అందిస్తానని కేటీఆర్ భరోసానిచ్చారు. ఇటీవల నూతనంగా నియామకమైన కేటీఆర్ సేన తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు నందగిరి భాస్కర్‌గౌడ్,కార్యవర్గ సభ్యులు కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కేటీఆర్ అభినందించారు. కాగా కేటీఆర్ రాకతో పార్టీ నేతలు, యువకులు కేటీఆర్‌ను కలిసి, సెల్ఫీలు దిగారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ పడిగెల మానస, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, పడిగెల రాజు, జక్కుల నాగరాజు, మాట్ల మధు, వలకొండ వేణుగోపాల రావు, సిలువేరి చిరంజీవి, గుండు ప్రేమ్‌కుమార్, బండి జగన్, కట్ట రవి, ఎల్లం యాదవ్, ఆత్మకూరి చంటి, అనిల్, బాపురెడ్డి, బాలసాని పరశురాములు గౌడ్, పర్కపల్లి తిరుపతి, తదితరులున్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జంగపల్లి భిక్షపతికి భరోసానిచ్చారు. శనివారం మామిడి చెట్టు కొమ్మ తలపై పడి తీవ్రగాయాలపాలైన భిక్షపతి కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. తంగళ్లపల్లి మండలం రాళ్లపేటకు విచ్చేసిన కేటీఆర్‌కు, తంగళ్లపల్లి నేతలు భిక్షపతి విషయాన్ని చెప్పారు. కేటీఆర్, భిక్షపతితో ఫోన్‌లో మాట్లాడారు.' భిక్షపతి ఏ దవాఖానాలో ఉన్నవు అని అడిగి తెలుసుకుని, ఏ టెన్షన్ పడకు..ఏమున్న నేను చూసుకుంటా..డాక్టర్‌తో మాట్లాడుతా'నని భరోసానిచ్చారు. అనంతరం పట్టణంలోని నెహ్రూనగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు మామిడాల రమణ కొడుకు మామిడాల శ్రీనాథ్-లాస్య వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు. అంబాభవాని ఆలయంలో జరిగిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చిలుక నారాయణ మనవడు పవన్-శన్విక వివాహ వేడుకకు హాజరయ్యారు. బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ సోహెల్ ఇటీవల దవాఖాన నుంచి డిశ్చార్జి కాగా, కొత్త బస్టాండ్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి కొడుకు క్రాంతికుమార్-కీరవాణి వివాహం ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి దంపతులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. రాజీవ్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నేత అలువాల ఈశ్వర్ ఇంటికి వెళ్లి ఆయన కూతురు వివాహం ఇటీవల జరగగా దంపతులను ఆశీర్వదించారు. ఇక్కడ కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, అర్బన్ బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, బొల్లి రామ్మోహన్, మంచె శ్రీనివాస్, న్యాలకొండ రాఘవరెడ్డి, మ్యాన రవి, సత్తార్, అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు. తర్వాత వీర్నపల్లి మండలంలోని శాంతినగర్‌కు చెందిన బీఆర్ఎస్ నేత జంకిలాల్ విజయ దంపతుల కుమారుడు సాగర్ నాయక్, ప్రవళిక వివాహ వేడుకకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, నేతలు బోయిని రవి, శ్రీరాంనాయక్, రఫీ, రంజిత్, తదితరులున్నారు. అనంతరం ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్‌లోని రేణుకా-జమదగ్ని కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని కేటీఆర్ ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని సాయి శివ గార్డెన్‌లో నక్కల నవీన్ రెడ్డిశిరీష, గొల్లపల్లిలో మర్రి సతీశ్‌రెడ్డి స్వప్న దంపతులను ఆశీర్వదించారు.

పాలీసెట్ ఎంట్రెన్స్‌కు ఏర్పాట్లు పూర్తి

వేములవాడ రూరల్, మే 11 : ఈనెల 13న జరిగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకరాచారి తెలిపారు. జిల్లాలోని ఏడు సెంటర్లులో పాలీసెట్ ప్రవేశ పరీక్ష జరుగనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో 955 మంది బాలురు 1,181 మంది బాలికలు మొత్తం 2,136 మంది హాజరుకానున్నారు. ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు ముగుస్తుందన్నారు. పరీక్ష హాల్‌లోకి పెన్ను, పెన్సిల్, రబ్బరు, హాల్‌టికెట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వార్పిన్ కార్మికుల సమ్మె విరమణ

రాజన్న సిరిసిల్ల, మే 11 (నమస్తే తెలంగాణ) : వార్పిన్ కార్మికులు సమ్మె విరమించారు. ఆదివారం పాలియిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ కార్యాలయంలో యజమానులు, కార్మిక సంఘాల నాయకులతో జరిగిన చర్చలు సఫలం కావడంతో ఏడు రోజుల సమ్మెకు తెరపడింది. స్వశక్తి ఇండి రమ్మ చీరెల భీములకు రూ.475, జరీభీము టాప్‌కు రూ.275గా నిర్ణయించినట్లు పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ తెలిపారు. పైన నిర్ణయించిన కూలి 1250 మీటర్లకు వర్తిస్తుందని, ఎక్కువ మీటర్లున్న భీములకు కూలి అదనంగా ఉంటుందన్నారు. సమ్మె విరమిస్తూ నేటి నుంచి యూనిట్లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ చర్చల్లో యజమానుల పక్షాన పాలియిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఆడెపు భాస్కర్, దూడం శంకర్, అంకాలపు రవి, గోవింద్ రవి, వార్పిన్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిమల్లె సత్యం, కార్యదర్శి కోడం రమణ, ఉడత రవి, మచ్చవేణు, బూట్ల వెంకటేశ్వర్లు, ప్రవీన్, రాజు పాల్గొన్నారు.

వేములవాడ సబ్ రిజిస్ట్రార్ బదిలీ

వేములవాడ, మే 11 : వేములవాడ సబ్ రిజిస్ట్రార్ రాజిరెడ్డిని మంచిర్యాల జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా పలు రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ పద్ధతి రిజిస్ట్రేషన్ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుండగా మంచిర్యాలకు బదిలీ అయ్యారు. వేములవాడకు ప్రస్తుతానికి ఎవరిని కేటాయించకపోగా సోమవారం నాటికి మరో ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

వృద్ధాశ్రమంలో మాతృదినోత్సవం

గంభీరావుపేట, మే 11: మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం మాతృదినోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆశ్రమంలో అనాథ వృద్ధులకు వ్యవస్థాపకుడు మల్లుగారి నర్సయ్య గౌడ్ అల్పాహారం అందించారు.

అటవీ అధికారిపై దాడిలో ఒకరిపై కేసు

చందుర్తి, మే11: చందుర్తి మండలం దేవుని తండాలో అక్రమంగా కలప తరలిస్తుండగా, అడ్డుకున్న అటవీశాఖ అధికారిపై ఓ కలప స్మగ్లర్ దాడి చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. చందుర్తి ఎస్ఐ అంజయ్య కథనం ప్రకారం, దేవుని తండా చెందిన అజ్మీరా తిరుపతి శనివారం సనుగుల అటవీ ప్రాంతం నుంచి కలపను తరలిస్తుండగా బీట్ ఆఫీసర్ బాలకృష్ణ అడ్డుకున్నాడు. ఈక్రమంలో తిరుపతి అటవీశాఖ అధికారిపై దాడికి పాల్పడ్డాడు. ఆదివారం బీట్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆపరేషన్ సిందూర్‌కు సంఘీభావం

తెలంగాణ చౌక్, మే 11: జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆపరేషన్ సిందూర్‌కు సంఘీభావం తెలిపి అమరులకు నివాళుర్పించినట్లు అధ్యక్షుడు జనపాల శంకరయ్య తెలిపారు. ఈ మేరకు పహాల్గమ్ ఉగ్రవాదుల దాడులలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు, యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన జవాన్‌లకు మౌనం పాటించినట్లు పేర్కొన్నారు. అమరులపై కవితలు రాసి ఆలపించారు. ఇక్కడ బాధ్యులు చేపూరి బుచ్చయ్య, దేవానందం, నారాయణ తదితరులున్నారు.

వీర్నపల్లి, మే 11: ఉగ్రదాడిలో మరణించిన అమరవీరులకు మండలంలోని సీతారాం నాయక్ తండాలో నివాళులర్పించారు. నార్కోటిక్స్ ఎస్సీ రాంరెడ్డి ఆధ్వర్యంలో అమర జవానులకు నివాళులర్పించారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

కోనరావుపేట, మే 11 : మండలంలోని సుద్దాల గ్రామంలో క్రికెట్ క్రీడాకారులకు ఎర్రవెల్లి అరుణ్ సొంత ఖర్చులతో వారి తాత మస్కట్ మల్లయ్య స్మారకార్థం ఆదివారం టీ షర్టులు పంపిణీ చేశారు. ఇక్కడ కార్యదర్శి రంగు అభిలాష్, కచ్చకాయల మహేశ్, చిట్యాల బాబు, నేరెళ్ల సతీశ్, కొరవేణి రమణ, రంజిత్, క్రీడాకారులున్నారు.

మోహినికుంటలో కోళ్ల ఫాం దగ్ధం

ముస్తాబాద్, మే 11: మండలంలోని మోహినికుంటలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు కోళ్ల ఫాం దగ్ధమైంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు, రాత్రి వేళ కోళ్లఫాంలో మంటలు వచ్చి దగ్ధమైంది. ఫైర్ ఇంజిన్‌లు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొనివచ్చాయని ఫామ్ లీజ్ నిర్వాహకులు మంద సతీశ్ తెలిపారు. కోళ్లఫాం నష్టంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నల్లా నీరు కలుషితం

- నాలుగు నెలలుగా వస్తున్న మురుగు నీరు
- పట్టించుకోని అధికారులు

చెత్తాచెదారం నిండిన మురుగు కాలువ

నల్లాలో వచ్చిన మురుగు నీరు

కోనరావుపేట, మే 11: పల్లెలో పారిశుద్ధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడికక్కడ కాలువల్లో మురుగు, చెత్త పేరుకుపోయి కంపుకొడుతోంది. మురుగు కాలువలోనే నుంచి నల్లాలో మురుగు నీరు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సర్పంచులు పదవుల నుంచి దిగిపోయాక పనులు సక్రమంగా జరుగకపోవడంతోపాటు కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు చుట్టపు చూపుగా వెళ్తున్నారని కాలనీ వాసులు అంటున్నారు. డ్రైనేజీలు అధ్వానంగా మారి మంచి నీరు కూడా కలుషితం కావడంతో కాలనీవాసులు నానా అవస్థలు పడుతున్నారు. కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలో 7వ కాలనీలో నాలుగు నెలలుగా మురుగు నీరు డ్రైనేజీలో చెత్తా చెదారంతో పేరుకుపోయింది. దోమలు, ఈగలు వ్యాప్తి చెంది కాలనీ కంపుకొడుతోంది. కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు. డ్రైనేజీలో మురుగునిల్వ ఉండి నల్లా నీరు కలుషితమై మురికిగా వస్తున్నాయి. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. సమస్యను పరిష్కారించాలని అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. కలెక్టర్ చొరవ చూపి నల్లా నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

మిత్రుల చేయూత

కొనరావుపేట, మే 11: కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2004-05 పదో తరగతి పూర్వ విద్యార్థులు తోటి విద్యార్థికి ఆదివారం ఆర్థిక సాయం అందించారు. పల్లిమక్త గ్రామానికి చెందిన మామిడి కవిత, భర్త మామిడి శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు మామిడి గ్రీష్మ ప్రియ, మామిడి సాయి దీక్షిత ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో తోటి విద్యార్థులు రూ.15 వేలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జిన్న అనిల్, కచ్చకాయల మహేశ్, ఎర్రవెల్లి నరేశ్, బాదవేణి కనక సిద్ధిరాములు, అలిపిరి మధు, జిన్న బాబు, మ్యాకల బాబు ఎనగంటి రమేశ్, తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

అచ్చశంకర్ (ఫైల్)

వేములవాడ రూరల్, మే 11 : వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన అచ్చశంకర్ (50) ద్విచక్రవాహనం ఢీ కొన్న ఘటనలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం, నాగయ్యపల్లికి చెందిన అచ్చ శంకర్ బైక్‌పై వేములవాడ నుంచి నాగయ్యపల్లి వస్తుండగా కోనాయపల్లి వద్ద చందుర్తి నుంచి వేములవాడ వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొనడంతో శంకర్‌కు తీవ్రగాయాలయ్యాయి. శంకర్‌ను కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా మరో బైక్‌పై ఉన్న వారి సిరిసిల్ల రూరల్ మండలం చంద్రంపేటకు చెందిన యువకులుగా స్థానికకులు గుర్తించారు. మద్యం మత్తులోనే శంకర్ వాహనాన్ని ఢీకొన్నారని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శంకర్‌కు భార్య బాబాయి, కూతురు ఉన్నారు.

అధికారులు చెప్పినా మారనితీరు

- ధాన్యం కొనుగోళ్ల లో అదనపు కోతపై నిలదీత
- రైతులు, నిర్వాహకులకు మధ్య ఘర్షణ
- వెంకటాపూర్‌లో కొనుగోలు తీరుపై అసహనం

ఎల్లారెడ్డిపేట, మే 11: ఓ వైపు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ధాన్యంలో కోతలుండవద్దని సీరియస్‌గా చెబుతున్నప్పటికీ కొందరు నిర్వాహకుల తీరు మారడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపూర్‌లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో అదనంగా కోతలు విధించడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేయగా అదే విషయాన్ని 'వెయిట్ లాస్‌కింద అదనపు కోత' పేరిట నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే.. అయితే ఆదివారం రైతులకు నిర్వాహకుల మధ్య కొంతసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. నిర్వాహకులు తామేమీ తప్పు చేయడం లేదని లారీని గ్రామ పంచాయతీ వద్ద నిలిపి ఉంచగా అక్కడికి చేరుకున్న కొందరు రైతులు దానిపై అభ్యంతరం తెలిపారు. దీంతో కొందరు రైతులు లారీని తూకం వేసేందుకు తీసుకెళ్లామని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న అధికారులు లారీని అక్కడ నుంచి పంపించి వేయాలని నిర్వాహకులకు చెప్పడంతో మిల్లుకు పంపించి వేశారు. గతంలో కొనుగోలు కేంద్రంలో జాలీలు అందుబాటులో ఉంచి కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయగా, జాలీపట్టి అమ్మామని ప్రస్తుతం జాలీలతోపాటు ఎలాంటి వసతులు లేకుండా రైతులను మభ్యపెట్టి 42 కిలోలు పెట్టేందుకు అనధికారికంగా ఒప్పించారని రైతులు తెలిపారు. తీరా సమయానికి మరో 3వందల గ్రాములు అదనంగా కోత విధిస్తూ రైస్‌మిల్లర్ వద్ద వెయిట్ లాస్ అయితే మీరే సమాధానం చెప్పుకోవాలని పరోక్షంగా హెచ్చరికగా చెప్పారని రైతులు ఆరోపించారు. దీంతో మిల్లర్‌తో తామేమీ మాట్లాడతామని 42.300 గ్రాములు పెట్టినట్లు చెప్పారు. దీనిపై అదే గ్రామానికి చెందిన రైతు తాను 42 కిలోలు మాత్రమే పెడతానని జాలీలు అందుబాటులో ఉంచి కరెంటు సౌకర్యం కల్పిస్తే జాలీపట్టి ఇస్తానని తేల్చి చెప్పడంతో 42 కిలోలు తూకం వేశారని అన్నాడు. తనలా ఎవరూ ప్రశ్నించపోయేసరికి అదనంగా 3వందల గ్రాములు కోతపెడుతున్నారని ఆరోపించాడు. అసలు 3వందల గ్రాములు రైస్‌మిల్లర్లు అడిగారా? లేదా ? అనేదానిపై అనుమానాలున్నాయని చెప్పాడు. దీనికి కొందరు రైతులకు మద్దతుగా నిలవాల్సింది పోయి నిర్వాహకులకు మద్దతు పలుకుతుండడంపై అనుమానాలున్నాయని అధికారులు చొరవతీసుకుని జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని కోరాడు. దీనిపై ఏపీఎం మల్లేశంను వివరణ కోరగా తాము వెయిట్‌లాస్ కింద సంచికి 42కిలోలు పెట్టమని చెప్పామని చెప్పాడు. వడ్లు పట్టేందుకు జాలీలు ఇవ్వకపోవడం, కరెంటు ఇవ్వకపోవడం, ప్రభుత్వం ప్రకటించిన 40.750 కిలోలు ఉంటే అదనంగా 2.550 కిలోలు పెట్టిస్తున్నారని, వెయిట్ లాస్ పేరిట అదనంగా కోత విధిస్తున్న 3వందల గ్రాములు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నట్లని పలువుర